అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# యమధర్మం

-ఇలపావులూరి మురళీమోహనరావు

క్రిక్కిరిసిన జనంతో కోర్టు హాలు కిటకిటలాడిపోతోంది. దూరాన ఎక్కడి నుంచో భయంకరంగా ఆర్తనాదాలు వినిపిస్తున్నాయి.

శరీరమంతా సూదులు గుచ్చుతున్నట్లూ, మొసళ్ళ చేత కొంచెం కొంచెంగా శరీరావయవాలు తినిపిస్తున్నట్లూ, సజీవంగా నూనెలో వేయిస్తున్నట్లూ...అవును! అవి నిజంగానే జరుగుతున్నాయి.

మెడ నరికి పచ్చినెత్తురు తాగినా నిర్దోషిగా బయట పడటానికి అవి భూలోకపు కోర్టులు కావు.

జననం నుండి మరణం వరకు జీవి చేసిన నేరాలను, పాపాలను ఒకేసారి విచారించి వేర్వేరు శిక్షలు విధించే సమవర్తి న్యాయస్థానం.

అక్కడి న్యాయమూర్తి సాక్షాత్తూ యమధర్మ రాజు! శరీరం మీద పాతిక కిలోల ఆభరణాలతో, నూరు కేజీల గదను ఒక స్పూనును మోస్తొన్నంత ఈజీగా భుజాన పెట్టుకొని, గజ గమనంతో భూమి దద్దరిల్లుతుండగా మీసాలు మెలిద్రిప్పుకుంటూ యమధర్మరాజు సింహాసనాన్నధిష్టించాడు.

భూలోకంలో కోర్టుల్లోలా అక్కడ వాద ప్రతివాదాలుండవు. సంవత్సరాల తరబడి సాగదీసుడు వ్యవహారాలుండవు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిత్రగుప్తుడు కేసుల కట్టలు తెరచి ఒక్కొక్కటి చదవడం, విన్నవెంటనే సమవర్తి శిక్షను విధించడం...ముద్దాయి నోరు విప్పడానికి అవకాశంలేదు.



అందుకే ప్రపంచంలో రోజూ పది లక్షల మంది చస్తున్నా నిర్విఘ్నంగా డ్యూటీ చేస్తున్నాడు యమధర్మ రాజు.

బోనులో ఒక ముద్దాయి నిలబడి ఉన్నాడు.

"నీ పేరేమిరా డింభకా" అడిగాడు యముడు.

"ప్రజాస్వామ్యం జిందాబాద్" అరిచాడు ముద్దాయి.

భృకుటి ముడిచాడు యముడు.

"ఇది వరకు భూలోక వాసులు మన దేవతలపేర్లు పెట్టుకునేవారు. ఇదేదో కొత్త రకంగా ఉంది.నాకు తెలిసి ఈపేరుతో ఏ దేవతా లేదే!" అన్నాడు.

"ప్రభూ, వాడు చెప్పింది పేరుకాదు. భూలోకంలో అదొక నినాదం. ఎక్కువగా రాజకీయ నాయకులు వాడుతూంటారు." కలుగజేసుకున్నాడు చిత్రగుప్తుడు.

"ఔరా యమధిక్కారం! మొదటి వాడివని నీపేరు అడిగాను. మాతోనే పరాచికాలా? వీడిని సలసలకాగే నూనెలో పకోడీలతో పాటు వేయించండి" హుంకరించాడు యముడు.

"అన్యాయం" అరిచాడు ముద్దాయి.

యముని కళ్ళు అగ్ని గోళాలయ్యాయి. "యమశాసనాన్ని అన్యాయం అన్న మొదటి వాడివి నువ్వు ఏ విధంగా?" అడిగాడు.

"మహా ప్రభూ...నేను పది సంవత్సరాలు మంత్రిగా పనిచేశాను. ప్రజలకు ఎంతో సేవచేశాను. ప్రాజెక్టులు కట్టించాను. పేదలకు ఇళ్ళు కట్టించాను. ఎందరికో భూమి ఇప్పించాను. ఇవి నేరాలా? పాపాలా? చెప్పండి. ఇది న్యాయమా?" అరిచాడు ముద్దాయి.

యమధర్మరాజు ఆలోచనలో పడ్డాడు. ముఖం కమలిపోయింది. చిత్ర గుప్తుని వంక చూశాడు.

"ఏమిది చిత్రగుప్తా... కాకపోతే అది మానోటి వెంట వస్తుంది. మరి ఇలా పొరపాటు ఎందుకు వచ్చింది?" ...ాన స్వరంతో అన్నాడు.

"ప్రభూ...మీ నోట అసత్యం రాదు. వీడికి శిక్ష విధించింది అందుకు కాదు. మంత్రికాక ముందు వీడికి ...ది రూపాయల ఆస్తి కూడాలేదు.

మంత్రి పదవి పోయే నాటికి వందకోట్ల రూపాయల ఆస్తి ఉన్నది. అదంతా వీడి మంత్రి పదవి చలువే. అందువలన మీరు విధించిన శిక్ష న్యాయ సమ్మతమే" అన్నాడు చిత్ర గుప్తుడు.

వికటాట్టహాసం చేశాడు యముడు. ఇద్దరు భటులు ముద్దాయిని కొరడాలతో బాదుకుంటూ తీసుకు వెళ్ళారు.

మరో ముద్దాయిని ప్రవేశపెట్టారు.

"వీడి నేరాలేమిటి?" అన్నాడు యముడు.

"ప్రభూ...వీడొక సినిమా నిర్మాత. దాదాపు ఏభై సినిమాలు తీశాడు. కానీ తన యూనిట్‌లోని వారికి సరిగ్గా ...లివ్వక ఏడిపించి ఎంతోమంది ఆకలి చావులకు ...య్యాడు." అన్నాడు చిత్రగుప్తుడు.

"ఇది అన్యాయం యమధర్మరాజా. నేను ఎంతో సేవ చేశాను. కళాఖండాలు తీశాను నాకు ఎన్నో ...ర్డులు వచ్చాయి. రాత్రింబవళ్ళూ శ్రమించాను. దేశంలో ...త్యున్నత అవార్డులు ఇచ్చి నన్ను గౌరవించారు. కానీ మీ దేశంలో ఇదా నాకిచ్చే పురస్కారం?" ఆక్రోశించాడు నిర్మాత.

యముడు చిత్రగుప్తుని వంక అయోమయంగా చూశాడు. చిత్ర గుప్తుడు చిరాకు పడ్డాడు.

"ప్రభూ...ఈ మధ్య మీకు నా మీద అనుమానం ఎక్కువ అవుతోంది. ఇక్కడ వాద ప్రతి వాదాలకు తావులేదు. చిత్రగుప్తుడు చెప్పడం. యముడు శాసించడం. అంతే!" అన్నాడు.

చిరునవ్వు నవ్వాడు యముడు.

"చిత్ర గుప్తా... తమకు విధించబడిన శిక్ష సరియైనదో కాదో. ముద్దాయికి తెలియాలి గదా!" అన్నాడు.

"ప్రభూ... సినిమాల్లో వేషాల పేరుతో ఎంతోమంది అమాయక యువతుల శీలాన్ని దోచుకున్నాడు.

వీడి బారిన పడి ఎంతోమంది అమ్మాయిలు వ్యభిచారిణు లయ్యారు.

తన సినిమాలలో అర్థనగ్న నృత్యాలు ప్రవేశపెట్టి ఎంతోమంది కుర్రవాళ్ళ ఆరోగ్యాన్ని పాడుచేశాడు.

బ్లూ ఫిలిమ్‌లో నటిస్తేనే సినిమా ఛాన్సని చెప్పి దొంగ చాటుగా నీలి చిత్రాలు తీసి కోట్లు గడించాడు. వీడి కొచ్చిన అవార్డులన్నీ వీడు కొనుక్కున్నవే" అన్నాడు చిత్ర గుప్తుడు.

"అన్యాయం...అన్యాయం...అది వ్యాపారం." లబలబ లాడాడు నిర్మాత.

యముడు ఆగ్రహోదగ్రుడయ్యాడు.

"ఛీ...దుర్మార్గుడా. నీ పాపాలు నేను చెప్పలేక చిత్రగుప్తుడి నోటి ద్వారా చెప్పించాను.

గుర్తుందా... ఒకసారి నీ కన్న కూతురు సినిమాల్లో నటిస్తానంటే చావచితగ్గొట్టి పెళ్ళిచేసి పంపించావు.

పరాయి ఆడపిల్లలు మాత్రం అలాంటి వారు కాదూ? వీడిని తలక్రిందుగా వ్రేలాడదీసి ఒక్కొక్క అవయవం మీద పెట్రోలు పోసి అంటించండి" ఆదేశించాడు యముడు.

మరొక ముద్దాయిని ప్రవేశపెట్టారు.

"వీడేం చేశాడు?" అడిగాడు యముడు.

"ప్రభూ...వీడూ సినిమా పక్షే. వీడు నోటితో ఉచ్ఛరించడానికి వీలుకాని బూతు మాటలతో పాటలు రాసి యువతీ యువకుల మనసులను చెరిచాడు" అన్నాడు చిత్రగుప్తుడు.

"ఇది అబద్ధం యమధర్మరాజా. నేను కవిని. ఎన్నెన్నో పుస్తకాలు రాశాను. నాకు ఎన్నో సన్మానాలు లభించాయి. ఎన్నో అవార్డులు పొందాను.

నేను నోరు తెరిస్తే కవిత. నోరుమూస్తే పద్యం. ఆవులిస్తే ఆటవెలది. త్రెన్చితే తేటగీతి. సిరా బుడ్డి తెరిస్తే సీసం. కలం విప్పితే కందం. మందుకొడితే మత్తేభం. శయనిస్తే శార్దూలం. చెబితే చంపకమాల. ఊరుకుంటే ఉత్పలమాల. మాట్లాడితే మధ్యాక్కర. మౌనంగా ఉంటే ముత్యాల సరం. ఇంతెందుకూ. సాక్షాత్తూ సరస్వతీ దేవి నా ఇంట్లో నాట్యం చేసింది." అన్నాడు కవి.

"నోర్ముయ్. కవి ముసుగులో డబ్బుకోసం బూతు పురాణాలు రాసి జనాన్ని భ్రష్టుపట్టించావు.

నీ ఇంట్లో ఎవరైనా ఎపుడైనా నీవు రాసిన పాటలు పాడారా?

ఒకరోజు నీవు రాసిన పాట నీకొడుకు పాడుతుంటే ఎవరినో తిడుతున్నాడనుకుని చావగొట్టావు.

ఈ మధ్య తన భార్య వలువలు ఎవరో దొంగిలిస్తున్నారని బ్రహ్మదేవుడు ఫిర్యాదు చేశాడు. అది నీ పనై ఉంటుంది. వీడిని పడుకోబెట్టి వళ్ళంతా సూదులు గుచ్చండి!

గర్జించాడు యముడు.

భోరున విలపిస్తున్న కవిని బరబరా ఈడ్చుకుపోయారు యమభటులు.


## పరిచయం



పేరు : ఇలపావులూరి మురళీమోహనరావు

స్వస్థలం : అద్దంకి, ప్రకాశం జిల్లా

అనుభవం : సాహిత్యంపై మక్కువ, 17 సంవత్సరాలుగా కథలూ, వ్యాసాలూ రాయడం.

అడ్రస్:

ఇలపావులూరి మురళీమోహనరావు

12-29, ఫ్లాట్ 41, రోడ్ 1.

శ్రీ రామకృష్ణాపురం,

హైదరాబాదు-35.

మరో ముద్దాయి వచ్చాడు.

"ప్రభూ...వీడు ఒక స్వామిగా చలామణి అయ్యాడు. పైకి దేవుడుగా నటిస్తూ ఎంతోమంది యువతుల శీలాన్ని అపహరించాడు." వివరించాడు చిత్రగుప్తుడు.

"ఔరా!" ఆగ్రహంతో అన్నాడు యమధర్మారాజు.

"ఇది పచ్చి అబద్ధం ప్రభూ...నేను బ్రతికి నంతకాలం ధర్మ ప్రచారం చేశాను. జీవులకు మోక్ష సాధనాలను బోధించాను.

ఎంతోమంది గొడ్రాళ్ళను మాతృమూర్తులను చేశాను. పెళ్ళి పెటాకులు లేకుండా దేశమంతా తిరిగి ప్రజలకు ధర్మ సూక్ష్మాలను వివరించాను.

ఇపుడైనా నన్ను స్వర్గానికి పంపి ఊర్వశి, తిలోత్తమ రంభాదులను నా సేవకు వినియోగించండి" విన్నవించుకున్నాడు ముద్దాయి.

"ఛీ! కాలితో నేలను తన్నాడు యముడు.


యమలోకం కంపించింది. జనంలో హాహాకారాలు చెలరేగాయి.

"దుర్మార్గుడా. బ్రతుకు తెరువుకోసం స్వామీజి వేషం వేశావు. ఎపుడూ రాజకీయ నాయకుల పక్కన. సినిమా తారల మధ్య తిరిగావు.

కాలు క్రింద మోపకుండా విమానాలలో, ఏ.సి.కార్లలో తిరిగావు. సంతాన ప్రాప్తికోసం నిన్ను ఆశ్రయించిన అమాయక యువతులను మభ్యపెట్టి కామ సుఖాలు అనుభవించావు. గారడలు ప్రదర్శించి దైవశక్తి అని ప్రచారం చేసుకున్నావు. ప్రజలను మోసగించి కోట్లు సంపాదించావు.

ఏ రోడ్లూ, బస్సులూ, రైళ్ళూ, విమానాలూ లేని రోజుల్లో ఆదిశంకరులు ముప్పై సంవత్స రాలలోపు ఆత్మశక్తి, యోగశక్తి ద్వారా దేశమంతా పర్యటించారు.

## అదీ సంగతి!



అక్షయ్‌కుమార్ - సునీల్ శెట్టిల మధ్య కొంత కాలంగా 'కోల్డ్ వార్' నడుస్తోంది. అందుకే ఇద్దరూ కలిసి నటించడానికి బొత్తిగా ఇష్టపడ్డం లేదు. అయితే 'సపూత్' చిత్రంలో ఈ ఇద్దరూ నటిస్తున్నారు. పైగా అలా ఇలా కాదు - విజృంభించి మరీ నటించేస్తున్నారు. ఇద్దరి మధ్యా బోల్డంత దోస్తీ ఉన్నట్టు - సెట్లో కనిపిస్తున్నారు. ఆ సెట్ దాటగానే మళ్ళీ మామూలే ఎందుకో తెలుసా? 'సపూత్' చిత్ర నిర్మాత మరెవరో కాదు బాల్‌థాకరే కొడుకే! అదీ సంగతి!

-మౌర్య

వాళ్ళురా స్వాములంటే! నువ్వు స్వామివా? వీడి మర్మాంగాలు ఖండించి, వీడిని వైతరణంలో తల క్రిందులుగా తలవరకూ ముంచండి" ఆవేశంగా అన్నాడు యముడు.

ముద్దాయినీ ఈడ్చుకు వెళ్ళారు.

మరో ముద్దాయి వచ్చాడు.

"వాటీజ్ దిస్! వై డిడ్ యూ బ్రింగ్ మి హియర్? వాట్ సిన్ ఐ హావ్ డన్!" వస్తూనే అరిచాడు అతను.

"షటప్!" అరిచాడు యముడు.

"వాట్! మీకు ఇంగ్లీషు వచ్చా?" ఆశ్చర్యంగా అన్నాడతను.

"ఏం? అది నీ అబ్బసొమ్మా...అమ్మ సొమ్మా...ప్రపంచ ంలోని పాపులంతా ఇక్కడికే వస్తారు. అందువలన మాకు అన్నిభాషలు తెలుసురా ఇడియట్" అన్నాడు యముడు.

"ప్రభూ...ప్రభూ...తమ నాలుక కొంచెం అదుపు తప్పుతున్నది. భాష మారుతోంది..." మెల్లగా హెచ్చరించాడు చిత్రగుప్తుడు.

నాలుక కొరుక్కున్నాడు యముడు.

"నిజమే సుమా. ఇందాక ఆ కవితో మాట్లాడిన తర్వాత నా వాక్కు కొంచెం అదుపు తప్పినట్లుంది. ఒక్క ఘడియ వాడితో మాట్లాడితేనే నా మనసు చెడిపోయింది. ఇక అనేక సంవత్సరాల పాటు వాడు ఎంతమందిని చెడగొట్టాడో కదా" అన్నాడు.

"అందుకే ప్రభూ తమరు పాపులతో మాట్లాడరాదు. వారితో మాట్లాడటం కూడా ఒక పాపమే" అన్నాడు చిత్రగుప్తుడు.

"ప్రభూ...నేను డాక్టర్ని! ఎంతో మందికి ప్రాణాలు ధారపోశాను. ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు చేసి చచ్చిన వారిని కూడా బ్రతికించాను. ఎన్నో మందులు కనుగొన్నాను. నా పేరుతో ఎన్నో అవార్డులు నెలకొల్పారు. నన్ను మా లోకంలో సాక్షాత్తూ దేవుడిగా భావిస్తారు. నిజానికి నేను నేరుగా స్వర్గ లోకం వెళ్ళవలసింది" వినయంగా అన్నాడు.

యముడు నవ్వాడు.

"ఒరేయ్ డాక్టరూ. యమభటులు ఎన్నడూ పొరపాట్లు చెయ్యరు. నువ్వు చదువుకుంది. విజ్ఞానాన్ని సంపాదించింది నీ దేశంలో.

నీ చదువైపోగానే నీ దేశ వాసులకు సేవలు చెయ్యకుండా విదేశాలకు ధన వ్యామోహంతో తుర్రు మన్నావు విదేశాలకు.


ఖరీదైన సేవలందించి కోట్లు సంపాదించావు. తల్లిపాలు తాగి ఆ తల్లి రొమ్ము గుద్దిన దేశద్రోహివి.

నిన్ను శిక్షించడానికి మా దేశంలోని శిక్షలు చాలవు. వీడు ఎన్ని ఆపరేషన్లు చేశాడో అన్నిసార్లు వీడి శరీరాన్ని చురకత్తులతో చీల్చండి" గంభీరంగా ఆదేశించాడు యమధర్మ రాజు.

సభికులు హర్షధ్వానాలు చేశారు.

బోనులోకి మరో స్త్రీ ప్రవేశించింది.

చిత్రగుప్తుడు పేజీలు తిరగేశాడు.




ఎ.నెమిలి రెడ్డి, (టీచర్), శ్రీ విద్యా రెసిడెన్షియల్ స్కూల్, పోస్టల్ కాలనీ, ఆదోని(మం), కర్నూల్ - జిల్లా.

"ప్రభు ఈమే ఓ కులట. పచ్చి వ్యభిచారిణి. డబ్బుకోస ... ోమంది జీవితాలను నాశనం చేసింది. ... యువకులకు సుఖరోగాలు అంటించి ...బ్బు తగలబెట్టించింది. హైందవ స్త్రీ ధర్మాన్ని ...డి తన శరీరాన్ని విచ్చల విడిగా జనార్పణం చేసింది. ... ఏ శిక్ష విధించినా తక్కువేనని నా అభిప్రాయం' ...డు.

యముడు ఆమె వంక చూశాడు. ఆమె కళ్ళలో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి. తలవంచుకుని మౌనంగా రోదిస్తోంది.

యముడు శూన్యంలోకి చూశాడు. గంభీరంగా దిక్కులు చూశాడు. ఒక ఘడియ పాటు కళ్ళు మూసుకుని ఆలోచించాడు.

"చిత్రగుప్తా...ఈమెను చీని చీనాంబరాలతో, నగలతో సత్కరించి పూల పల్లకీలో స్వర్గలోకానికి పంపించు" అన్నాడు.

సభికులు గగ్గోలు పెట్టారు. తలలు బాదుకున్నారు. చిత్రగుప్తుడు నోరు వెళ్ళబెట్టాడు.

యముడు నవ్వాడు.

"ఆశ్చర్యంగా ఉందా చిత్రగుప్తా...సమవర్తి నోట ఎప్పుడూ సత్యమే సాక్షాత్కరిస్తుందనుకుంటే ఇది విను. ఈమె విధివంచిత. ఈమె పుట్టింది వ్యభిచారిణిగా కాదు. కానీ వేశ్యగా మార్చబడింది.

డబ్బుకోసం ఈమె తన శరీరాన్నర్పించలేదు. ...ండికోసం పెళ్ళి చేసుకున్న భర్త ధన దాహంతో ఈమెను ...శ్యా గృహాని అమ్మివేశాడు.

సినిమాల వేషమిప్పిస్తానన్న నిర్మాత ఈమెతో ...ఖాలనను భవించి మోజు తీరాక బయటకు నెట్టాడు.

చెడిపోయిందని కన్నవారు చేరదీయలేదు. ఒక ...టతిండి కోసం వ్యభిచారిణిగా మారింది.

పైగా తాను వేశ్యనని బహిరం గంగా చెప్పుకుంది. ...దో ఒక మేలి ముసుగు కప్పుకుని బ్రతకలేదు.

తనంత తానుగా ఎవ్వర్నీ బలిపించి డబ్బు గుంజలేదు. పూటకు తిండి ఆ పూట సంపాదించుకుంది. బ్రతికినంత ...లం నిజాయితీగా బ్రతికింది.

ఎవ్వరికీ వ్యాధులు అంటించలేదు. ఇతరుల ద్వారా ...కు సంక్రమించిన వాటిని తనకు తేలీకుండానే ...రులకు పంచింది. అందులో ఈమె బాధ్యత లేదు.

తన సంపాదనలో అధిక భాగం మందులుకే ...ించింది. భౌతికంగా పతనమైందే కానీ నైతికంగా ...ు. తనుచేస్తున్న పనికి అనుక్షణం కుమిలిపోతూ నరక ...తననుభవించి అర్ధాంతరంగా మరణించింది. ఇక్కడ ...ా ఆమెను యాతనపెట్టడం సబబుకాదు." అన్నాడు.

...వలు దిక్కులా మెరుపులు మెరిశాయి. సరస్వతి ... గానాలు మధురంగా వినిపించాయి.

పార్వతీ దేవి పాదాల చిరుమువ్వలు పులకరించి గలగల మన్నాయి.

లక్ష్మీదేవి మధురమైన నవ్వులు సప్తస్వరాలు పలికాయి. మత్తయిన సువాసనలు చిలుకుతూ మల్లెల వర్షం కురిసింది.

ఆశ్రునయనాలు తుడుచుకుంటూ కొలువు చాలిం చాడు యమధర్మరాజు. ★




"క్రికెట్-క్రికెట్ ఎప్పుడు చూసినా మీకు అదే గోల, అస్సలు మనకి అబ్బాయి ఎప్పుడు పుట్టాడో గుర్తుందా" అడిగింది కమల.

"ఎందుకు గుర్తులేదు, గవాస్కర్ క్రికెట్‌లో నుంచి రిటైర్డ్ అయిన రోజు కదా!" అన్నాడు శ్రీనివాస్.


-పి.వి.మురళీకృష్ణ
ఇ.నం.16-11-418/3/2,
ఆంధ్రా లా టైమ్స్ దగ్గర
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్ - 500 036.



ఇలపావులూరి మురళీ మోహనరావు
12-29, ఫ్లాట్ 41, రోడ్ నం.1
రామకృష్ణాపురం
హైదరాబాద్ - 35.